క్లుప్తంగా

రాతి దూలం లాగుడు పోటీలు



రాతిదూలం లాగుతున్న వృషభాలు

బొమ్మనహాళ్: గోవిందవాడలో ఎణ్ణేరంగనాథేశ్వ స్వామి (యన్నప్ప తాత) ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. 15 జత వృషభాలు పాల్గొన్నాయి. కర్నూలు జిల్లా ఎమ్మిగనూర్రు మండలం గుడికల్లుకు చెందిన తిరుమల వృషభాలు మొదటి బహుమతి రూ.30 వేలు, అదే గ్రామానికి చెందిన నల్లయ్య వృషభాలు ద్వితీయ బహుమతి రూ.25 వేలు గెలుచుకున్నాయి.

కర్ణాటక మద్యం ధ్వంసం

రాయదుర్గం: రాయదుర్గం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మొత్తం 72 కేసుల్లో పట్టుబడిన 321.21 లీటర్ల కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, బాటిళ్లను ఎక్సైజ్ ఈఎస్ రామమోహన్‌రెడ్డి, ఈఎస్ స్క్వాడ్ జయనాథరెడ్డి ఆధ్వర్యంలో ధ్వంసం చేసినట్లు సీఐ మహేష్‌కుమార్ తెలిపారు. పట్టుబడ్డ 36 ద్విచక్ర వాహనాలు వేలం వేశారు. వాటి విలువ రూ.26,6000 కాగా, వేలం ద్వారా రూ.43,8,429 లక్షలు వచ్చింది. ఓబుళాపురం చెక్‌పోస్టును ఈఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎస్ఐ పవన్‌కుమార్, హెడ్‌కానిస్టేబుళ్లు హరియన్న, పురుషోత్తం పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గంఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన కర్ణాటక మద్యం శుక్రవారం ధ్వంసం చేశారు. 70 కేసుల కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, 7 లీటర్ల నాటు సారా ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్‌మోహన్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ హసీనాబాను, డీటీఎఫ్ సీఐ జైనాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

డ్వామా పీడీ పర్యటన

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం, కంబదూరు మండలాల్లో డ్వామా పీడీ ఎస్. సలీం బాషా శుక్రవారం పర్యటించారు. కళ్యాణదుర్గం మండలంలోని వర్లి, పాలవాయి, గరుడాపురం గ్రామాల్లోని ఫారంపాండ్ల పనులను పరిశీలించారు. కంబదూరు మండలంలోని కదిరిదేవరపల్లి ఫారంపాండ్ పనులు పరిశీలించారు. కూలీలకు అందుతున్న దినసరి కూలీ, పనిదినాల సంఖ్య, బిల్లులపై ఆరా తీశారు. ఏపీడీ రమేష్ నాయక్, కళ్యాణదుర్గం, కంబదూరు క్లస్టర్ ఏపీఓలు పుష్పావతి, సుజాత, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

స్థలాల అన్యాక్రాంతాన్ని అడ్డుకోండి

ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో విలువైన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ మీనుగ లలితమ్మ అధ్యక్షతన జరిగింది. సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో కొందరు ప్రజావసరాలకు కేటాయించిన స్థలాలను కబ్జా చేసి, అమ్ముకుంటున్నారన్నారు. పంచాయతీ అనుమతి లేకపోయినా విచ్చలవిడిగా భవనాలు నిర్మిస్తున్నారని, అలాంటి వాటి నిర్మాణాలు ఆపేయాలన్నారు. దీనిపై ఈఓ గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ పంచాయతీ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలను నిలిపివేస్తామన్నారు. పారిశుద్ధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

బెస్తల శ్మశాన వాటికను పరిరక్షించకపోతే ఉద్యమం




మాట్లాడుతున్న జిల్లా బెస్త సంఘం అధ్యక్షుడు కేవీ రమణ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని సర్వే నంబర్ 110–ఏ కొండ పొరంబోకులో పురాతనంగా బెస్తలకు శ్మశానవాటిక కోసం కేటాయించిన స్థలం కబ్జాకు గురైందని, భూకబ్జాదారులకు ఇక్కడి రెవెన్యూ అధికారులు ఊడిగం చేస్తున్నారని జిల్లా బెస్త సేవా సంఘం అధ్యక్షుడు కేవీ రమణ మండిపడ్డారు.శుక్రవారం స్థానిక ఏపీఎన్జీవో భవనంలో నియోజకవర్గ బెస్త సేవా సంఘం సమావేశం నిర్వహించారు. సదరు భూమిలో విలువైన గ్రావెల్ లభిస్తుండడంతో కబ్జా చేస్తున్నట్లు చెప్పారు. రాయదుర్గంలో తరాలుగా బెస్తలకు శ్మశాన వాటికగా ఉన్న సున్నపురాళ్ల గుట్టను ఇతరులకు అమ్మేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి సైతం తీసుకెళ్లి వారి ఆదేశాలతోనే కంచె ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానీ కబ్జాదారులకు తహసీల్దార్ ఊడిగం చేస్తూ తాజాగా ఓ ఎండార్స్‌మెంట్ జారీ చేశారన్నారు. అసలు అది సున్నపురాయి గుట్ట కాదు, ఆంజనేయ స్వామి భక్తులకు ఆటంకం కలుగుతుందని, అయ్యప్పస్వామి ఆలయం నిర్మించేందుకు ఎలాంటి ఆక్షేపణ లేదని, శ్మశాన వాటికి అక్కడ లేదని ఎండార్స్‌మెంట్‌లో చెప్పడం దారుణమన్నారు. రాయదుర్గంలో ఇటీవల జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బెస్త సంఘం కమిటీ అర్జీ ఇచ్చేందుకు వెళ్తే తహసీల్దార్ అడ్డుకున్నారన్నారు. ఈ నెల 15న రాయదుర్గంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజా సంఘాల మద్దతు కోరుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా బెస్త సేవా సంఘం నాయకులు నాగేంద్ర, గంగప్ప, నారాయణస్వామి, కుళ్ళాయప్ప, రాయదుర్గం పట్టణ బెస్త సంఘం నాయకులు గోవిందరాజులు, కమలమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

భవనాల ప్రారంభమెప్పుడో?

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ప్రజల వద్దకే అన్ని సేవలు అందించాలన్న లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.లక్షలు వెచ్చించి అత్యాధునిక వసతులతో సచివాలయాలు, రైతుసేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించారు. అయితే నిర్మాణాలు పూర్తయిన తర్వాత ఎన్నికలు రావడంతో ప్రారంభోత్సవాలు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత భవనాలు ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తి
- సార్వత్రిక ఎన్నికల కోడ్ రావడంతో ఆగిన ప్రారంభోత్సవాలు
- నేటికీ పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- నిరుపయోగంగా కార్యాలయ భవనాలు



మోపిడిలోని విలేజ్ హెల్త్ సెంటర్

ఉరవకొండ: ఉరవకొండ మండలంలో పలు గ్రామాల్లో భవనాలు నిర్మాణం పూర్తి అయినా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఉన్న గ్రామాల్లోనే రైతులకు విత్తనాలు, ఎరువులు అందిస్తూ పంటల సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడానికి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు) రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించారు. మండలంలోని చిన్నముష్టూరు, లత్తవరం, మోపిడి గ్రామాల్లో భవనాలు నిర్మించినా ప్రారంభించలేదు. పాలనను మరింత చేరువ చేయాలన్న లక్ష్యంతో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మండలంలోని ఆమిద్యాల సచివాలయం-2 , లత్తవరం సచివాలయంను ఒక్కోటి రూ.40లక్షలతో నిర్మించింది. దీంతో పాటు గ్రామాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి అప్పటి జగనన్న ప్రభుత్వం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను రూ.17లక్షలతో నిర్మించింది. ఈభవనాలు చిన్నముష్టూరు, మోపిడి, లత్తవరం గ్రామాల్లో నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక గ్రామాల్లో కూటమి నేతలు నూతన భవనాలను ప్రారంభించకుండా అడ్డుపడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే భవనాల పేర్లు మార్చడంతో పాటు పలు చోట్ల భవనాలపై ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శిలాఫలకాలను టీడీపీ మూకలు ధ్వంసం చేశాయి.

భవనాలు ప్రారంభానికి చర్యలు

గ్రామాల్లో సచివాలయాలు, రైతుసేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రజలకు అందుబాటులో సేవలు ఉండేందుకు నూతన భవనాలను ప్రారంభించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే నూతన భవనాల్లో కార్యాలయాలు ప్రారంభించి, సేవలు అందిస్తాం.

– రవిప్రసాద్, ఎంపీడీఓ, ఉరవకొండ



ఆమిద్యాల సచివాలయం-2 భవనం



మోపిడిలో ఆర్ఎస్‌కే భవనం



చిన్నముష్టూరులోని విలేజ్ హెల్త్ సెంటర్




చిన్నముష్టూరులో ఆర్ఎస్‌కే భవనం

అంకెల గారడీ బడ్జెట్

కూటమి ప్రభుత్వం అంకెల గారడీ బడ్జెట్‌తో ప్రజల ఆశలు ఆవిరయ్యాయి. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజల్లోనూ అసంతృప్తి వ్యక్తమైంది. బడ్జెట్‌పై ఎవరు ఏమన్నారో వారి మాటల్లోనే..

బడాయి బడ్జెట్



మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలనూ నిరాశపరిచింది. ఎన్నికల హామీలను గాలికొదిలేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి పథకాలకు బడ్జెట్‌లో పైసా కూడా కేటాయించలేదు. సంపద సృష్టి మాట దేవుడెరుగు... అప్పులు మాత్రం సృష్టించారు. అప్పులతోనే అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు స్పష్టమవుతోంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామన్నారు. తీరా బడ్జెట్‌లో నయాపైసా నిధులు కేటాయించలేదు. దీపం పథకానికి కోత విధించి 1.55 కోట్ల లబ్ధిదారులను 90 లక్షలకు కుదించి రూ.4వేల కోట్లకు గాను కేవలం రూ2,601 కోట్లు మాత్రమే కేటాయించారు. తల్లికి వందనం కింద రూ.25వేల కోట్లకు గాను కేవలం రూ.9,400 కోట్లు మాత్రమే కేటాయించారు. డ్వాక్రా మహిళలకు రూ.10లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో ఒక్క పైసా కేటాయించలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలపై స్పష్టత లేదు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకూ ఏడాదికి రూ.20వేలు ఇస్తామని ప్రకటించారు. ఇందుకు రూ.10,400 కోట్లకు గాను బడ్జెట్‌లో రూ. 6,300 కోట్లు మాత్రమే కేటాయించి అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చూపలేదు. బడ్జెట్‌లో వెనుకబడిన రాయలసీమ జిల్లాల ప్రస్తావన లేదు. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు, ప్రాజెక్టులపై సైతం కేశవ్ ఎలాంటి ప్రకటన చేయకపోవడం నిరాశపరిచింది. ఇది కేవలం కూటమి ప్రభుత్వ బడాయి బడ్జెట్‌గానే నిలిచింది.

– వై. విశ్వేశ్వర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ

దగా చేశారు



భారీ అంచనాలతో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ చివరకు కోతల బడ్జెట్‌గానే మిగిలింది. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మరోసారి అన్ని వర్గాల ప్రజలను దగా చేసింది. సంక్షేమం పేరుతో కోతలు వేశారు. దీపం పథకానికి సంబంధించి 1.55 కోట్ల మందికి అందాల్సిన లబ్ధిని భారీగా కుదించారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలను ఇస్తామని ఎన్నికల సమయంలో గొప్పలు చెప్పుకున్న చంద్రబాబు బడ్జెట్‌లో ఆ ఊసే లేకుండా చేశారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకంలో భారీగా కోతలు విధించి రూ.10,400 కోట్లకు గాను బడ్జెట్‌లో రూ.6,300 కోట్లను కేటాయించి రైతాంగాన్ని మోసం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిజస్వరూపాన్ని ప్రజలు గుర్తించాలి.

– తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, కళ్యాణదుర్గం

నిరాశాజనకం



నిధులు కేటాయించకుండా పేద, బడుగు, బలహీన వర్గాల వారితో పాటు రైతులు, మహిళలను కూటమి ప్రభుత్వం మోసం చేసింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు ఊసేలేదు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ నిధుల కేటాయింపుల్లో భారీగా కోత విధించారు. ప్రస్తుత కేటాయింపులు ఏ మాత్రం సరిపోవు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు పెన్షన్ మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. అన్నదాత సుఖీభవ పథకానికి కంటితుడుపు చర్యగా నిధులు కేటాయించారు. దీపం పథకాన్ని 90 లక్షల మందికే కుదించారు. సున్నా వడ్డీకి నిధులే లేవు. ధరల స్థిరీకరణ నిధికి రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇవి ఏ మాత్రమూ సరిపోవు. మొత్తానికి ఈ బడ్జెట్ అభివృద్ధి సూచికలో రాష్ట్ర తిరోగమనానికి నిదర్శనంగా నిలిచింది.

– వై. శివరామిరెడ్డి, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్

బడ్జెట్ పేరుతో మోసం



ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. రాయలసీమతో పాటు అనంత జిల్లా కు తీరని అన్యాయం చేశారు. సూపర్‌సిక్స్ హామీలకు అరకొరగా నిధులిచ్చి చేతులు దులిపేశారు. ఎన్నికలప్పుడు బీటీపీకి నీరు తెస్తామంటూ ఊరూరా ఊదరగొట్టారు. కనీసం ఈ రెండో బడ్జెట్‌లోనైనా దాని ప్రస్తావన తెస్తారని అందరూ ఊహించారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు హామీ ఊసేలేదు. రైతులు, విద్యార్థులు, పేదలకు ఇలా అందరినీ దాగా చేసిన కూటమి సర్కార్‌ను ప్రజా కోర్టు ముందు దోషిగా నిలబెడుతాం.

– మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, రాయదుర్గం

ధైర్యంగా ఉండండి... అండగా ఉంటా



గొల్లలో ధనుంజయ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: ధైర్యంగా ఉండండి...అండగా ఉంటానని వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య భరోసా ఇచ్చారు.గొల్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ధనుంజయ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతపురం మార్క్ హాస్పిటల్‌లో వైఎస్సార్‌సీపీ కార్యకర్త నరసింహులును తలారి రంగయ్య పరామర్శించారు. కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం పార్టీ మండల కన్వీనర్లు గొల్ల సూరి, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రెహ్మాన్, తిప్పేస్వామి, జయరామిరెడ్డి, శ్రీరాములు, మోహన్ రెడ్డి, కొండారెడ్డి, బుశప్ప, అంజి, మహేష్, శివన్న, పాపాన్న, గోవిందప్ప, లింగన్న, రామాంజినే యులు, మల్లికార్జున, నీలకంఠ, సూరప్ప పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని రుద్రంపల్లి మల్లేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన వెండిపల్లకీ ఉత్సవంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రగంయ్య పాల్గొని పూజలు చేశారు. మండల కన్వీనర్ హనుమంతరాయుడు, జెడ్పీటీసీ రాదాస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్, యువనాయకులు మందలపల్లి భీమప్ప, సర్పచులు విజయ్, గువ్వ హనుమంతరాయుడు, వెంకటేష్,రామూర్తి, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గొల్ల సూరి, నాయకులు ఉమేష్,శీనప్ప పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

వజ్రకరూరు: మండలంలోని తట్రకల్లులో భద్రకాళిస మేత వీరభద్రస్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి రథంపై ఉంచారు. అనంతరం రథాన్ని లాగారు.

కనులపండువగా వసంతోత్సవం

వజ్రకరూరు: జరుట్లరాంపురంలో జరుట్లరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పుర స్కరించుకుని శుక్రవారం వసంతోత్సవం వైభవంగా సాగింది.

చిక్కణ్ణేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కణేకల్లు: స్థానిక చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమవాస్య సందర్భంగా పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న సోదరులు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షుడు వేమన, నాయకులు ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌కే బద్రీ, ఆలూరు చిక్కణ్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మద్దానేశ్వరస్వామి రథోత్సవం

రాయదుర్గం టౌన్:74 ఉడేగోళం గ్రామంలో వెలసిన మద్దానేశ్వరస్వామి 81వ వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ నెల 8వ తేదీ వరకూ పశువుల జాతర జరుగుతుంది.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

బొమ్మనహాళ్: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ కమలమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక కేజీబీవీలో వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేర్) నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠాలతో కాకుండా ప్రయోగాలతో విద్యార్థులకు వివరిస్తే ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు.

కళ్యాణదుర్గం (కంబదూరు): మండలంలోని నూతిమడుగు ఉన్నత పాఠశాలలో సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు విజ్ఞానశాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ విజయకుమారి హాజరయ్యారు. వివిధ విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలను పరిశీలించారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని సరస్వతీ శిశు మందిరంలో శుక్రవారం జాతీయ సైన్స్ డేను జరుపుకున్నారు. ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి విద్యార్థులతో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు పొరాళ్ల ధనార్జున, సమితి కార్యదర్శి నీలకంఠ, గిరిధర్, తుకారాం, రఘునాథ, ప్రదీప్, హెచ్ఎం రాజేశ్వరి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజారాణి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

విజ్ఞానశాస్త్రంతో మానవజాతి పురోగతి

శెట్టూరు: ఆధునిక విజ్ఞాన శాస్త్రంతో మానవజాతి పురోగతి సాధిస్తుందని ఎంఈఓ శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టూరు, కనుకూరు, చెర్లోపల్లి ఉన్నత పాఠశాలల్లో, కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో సైన్స్ డే నిర్వహించారు. లక్ష్మంపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫేర్‌కు ఎంఈఓ హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్ఎం ఫిరోజ్‌ఖాన్, ప్రిన్సిపాళ్లు లలితమ్మ, గాయత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుదాం

కళ్యాణదుర్గం (కంబదూరు): కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలుపుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఓబయ్య వ్యవసాయ క్షేత్రంలో పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్పతో కలిసి వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, నీలిశంకరప్ప, నాయకులు భీమేష్, గంగాధర, సర్పంచు బాపూజీ, శ్యామంత్‌రెడ్డి, బాలరాజు యాదవ్, ఎంపీటీసీ సోమశేఖర్, జిల్లా డాక్టర్ల సంఘం అధ్యక్షుడు బొమ్మయ్య, నియోజకవర్గ ఆర్టీఐ అధ్యక్షుడు కిరణ్, మైనార్టీ తాలూకా అధ్యక్షుడు దాదు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దెంగీ, మలేరియాను నిర్లక్ష్యం చేయొద్దు

కూడేరు: డెంగీ, మలేరియా జ్వరాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు హెచ్చరించారు. శుక్రవారం జల్లిపల్లిలో పర్యటించారు. మలేరియా సబ్ యూనిట్ సూపర్‌వైజర్ నూర్ బాషా, హెల్త్ సూపర్ వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీ లోకేశ్వరి పాల్గొన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

బొమ్మనహాళ్: గోవిందవాడ గ్రామంలో యణ్ణే రంగనాథేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలు నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఫైనల్‌లో ఉద్దేహాళ్, గోవిందవాడ జట్లు తలపడ్డాయి. ఉద్దేహాళ్ జట్టు విజేతగా నిలిచి, రూ.10 వేలు నగదు అందుకుంది.

అంటరానితనం రూపుమాపాలి

బొమ్మనగుప్ప: సమాజంలో అంటరానితనం పూర్తిగా రూపుమాపాలని ట్రైనీ డీఎస్పీ అష్రఫ్ అలీ పేర్కొన్నారు. శుక్రవారం గుండ్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో తహసీల్దార్ షర్మిళ, ఎస్ఐ శివ, తో కలిసి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, వీఆర్‌ఓలు ఈశ్వర్‌రెడ్డి, వెన్నెల పాల్గొన్నారు.

చెక్ పోస్టుల తనిఖీ

విడపనకల్లు: మండలంలోని డొనేకల్లు,విడపనకల్లు ఆంధ్ర సరిహద్దులోని ఎక్సైజ్ చెక్ పోస్టును జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి రాంమోహన్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రయాలను అడ్డుకోండి

బొమ్మనగుప్ప: గంగవరంలో మద్యం అమ్మకుండా చర్యలు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ కాలనీల మహిళలు ట్రైనీ డీఎస్పీ అష్రఫ్ అలీ, ఎస్ఐ శివకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.

సంక్షిప్త సమాచారం

నాటుసారా నిర్మూలనపై అవగాహన

విడపనకల్లు: విడపనకల్లులో నాటుసారా నిర్మూలనపై నవోదయ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన కల్పించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, ఎస్ఐ పో తులయ్య, సర్పంచు చంద్రశేఖర్, వీఆర్వో రంగయ్య, పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కూడేరు: చదువుతోపాటు చట్టాలపైనా అవగాహన పెంచుకోవాలని ట్రైనీ కలెక్టర్ వినూత్న సూచించారు. శుక్రవారం గొటుకూరులో తహసీల్దార్ మహబూబ్ బాషాతో కలిసి ట్రైనీ కలెక్టర్ సివిల్ రైట్స్ డే నిర్వహించారు. సర్పంచ్ ఆశాలత, ఏఎస్ఐ రామానాయుడు, వీఆర్వో కుళ్లాయి స్వామి పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

రాయదుర్గంటౌన్: శ్రీవెంకటేశ్వర పశువైద్య విద్యాలయ అనుబంధ కళాశాలకు చెందిన పశువైద్య విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. డీటీ సురేష్‌కు వినతిపత్రం అందించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొత్రేష్, ఏఐఎస్ఎఫ్ కోశాధికారి ఆంజనేయులు మాట్లాడారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కూడేరు: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న సెరిబ్రల్ పాలసీ (మొదడు పక్షవాతం), మాట వినికిడి లోపం సెంటర్ (ప్రైమరీ స్కూల్ ఫర్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ సెంటర్) 22వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీఓ కుళ్లాయి స్వా మి, ఎస్టీఎల్ నల్లపరెడ్డి హాజరై మాట్లాడారు. సెంటర్ ఇన్ చార్జ్ సావిత్రమ్మ పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగునకు స్పెషల్ డ్రైవ్

ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం మెరుగునకు ఈఓ గౌస్‌సాహెబ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. శుక్రవారం పట్టణంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పాలకవర్గ సభ్యులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎంపీడీఓ రవిప్రసాద్, మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తులకోదండరామిరెడ్డిలతో కలిసి ఈఓ గౌస్ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

బ్రహ్మసముద్రం : పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ ఆర్. సుమతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎరడికెరలో ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఆర్ఐ నాగిరెడ్డి, సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

గుమ్మఘట్ట: నేత్రపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఇన్ఫినిటీ పిన్‌క్రాఫ్ట్ సొల్యూషన్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, ప్యాడ్‌లు,పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలకు రూ.1.50 లక్ష విలువ చేసే కుర్చీలు, బీరువాలు అందించారు. హెచ్ఎం ఈశ్వరప్ప,ఉపాధ్యాయులు రవికుమార్, సంస్థ రీజినల్ సేల్స్ మేనేజర్ చాంద్‌బాషా, ఏరియా మేనేజర్ కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ అనిల్‌కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'జిందాల్'లో ప్రమాదం - ఉద్దేహాళ్‌వాసి మృతి





మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు ,శివశంకర్ (ఫైల్)

బొమ్మనహాళ్: కర్ణాటకలోని తోరణగల్లు వద్ద ఉన్న జిందాల్ కర్మాగారంలో చోటు చేసుకున్న ప్రమాదంలో బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన ఓ యువకుడు మృతిచెందాడు. ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలు... ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన మల్లేష్, అంజలి దంపతుల కుమారుడు శివశంకర్ (28)కు ఏడాది క్రితం డి.హీరేహాళ్ మండలం బాదనహాళ్ గ్రామానికి చెందిన లక్ష్మితో వివాహమైంది. జిందాల్ కర్మాగారంలో అకౌంట్స్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ నేపథ్యంలో గురువారం విధులకు వెళ్లిన శివశంకర్.. అక్కడ అనుమానాస్పద స్థితిలో నీటి ట్యాంక్‌లో మృతదేహమై కనిపించాడు. ప్రమాదవశాత్తు నీటి ట్యాంక్‌లో పడి మృతిచెందినట్లుగా యాజమాన్యం పేర్కొంటుండగా... ఫ్యాక్టరీలో ఎవరో కావాలనే నీటిలో తోసి హతమార్చారంటూ కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ మేకు శివశంకర్ తండ్రి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోరణగల్లు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం శుక్రవారం మధ్యాహ్నం శివశంకర్ మృతదేహాన్ని ఉద్దేహాళ్‌కు కుటుంబసభ్యులు తీసుకువచ్చారు. విషయం తెలియగానే పెద్ద సంఖ్యలో గ్రామస్తులు మల్లేష్ ఇంటి వద్దకు చేరుకున్నారు. శివశంకర్ మృతదేహం వద్ద తల్లి అంజలి, భార్య లక్ష్మి, కుటుంబసభ్యులు, స్నేహితుల రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.